# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిస్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.21/2023 తేది.02-06-2023

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**డియర్ కామ్రేడ్స్,**

3వ వేజ్ రివిజన్‌పై కార్మికులలో చాల నిరుత్సాహము దిన దినము పెరుగుతున్నది వాస్తము. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కాని కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదు. ఈ మధ్యలో మన సి.ఎం.డి. మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్.) గార్లు హైదరాబాద్ వచ్చినప్పుడు వారు వేజ్ రివిజన్ గూర్చి మాట్లాడినవి మీ కంకరికి తెలుసు. అయినా వారు చెప్పిన దాని ప్రకారము వేజ్ రివిజన్ రావాలంటే రెవెన్యూ పెరుగాలి. రెవెన్యూ పెరగాలంటే బి.ఎస్.ఎన్.ఎల్.లో 4 జిని తొందరలో మొదలు పెట్టాలని ప్రయత్నించుచున్నాము అని అన్నారు. ఇది గత మూడెళ్ళ నుండి వింటున్నాము. ఎప్పుడు మన సి.ఎం.డి. గారు ప్రభుత్వము ఇచ్చిన ప్యాకేజ్‌ల గూర్చి చెప్పుట మన అధికారులకు అలవాటే కానీ మిగిలియున్న 60,000 వేల ఉద్యోగుల గూర్చి ఒక మంచి మాట చెప్పడం లేదు. వారికి వత్తాసు పలికే యూనియన్‌లకు ఈ వాస్తవము తెలియదా? **వారికి తెలిసిందల్లా వాట్స్‌ప్‌లో లేని పోనివి వ్రాసి ఉద్యోగుల మనోనిబ్బరాన్ని చెడగొట్టుట వారికి వెన్నతో పెట్టిన విద్య.** అయినా పరిస్థితులను అర్థం చేసుకుంటున్నా నాన్ ఎగ్జిక్యూటీవ్ నాయకులు 15-05-2023 న ఆన్‌లైన్‌లో సమావేశమై మూడు ప్రదాన డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించి ఒక అందోళన కార్యక్రమము చేయాలని నిర్ణయించారు.

**డిమాండ్లు**(ఎ) 3వ వేజ్ రివిజన్ (2) బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి / 5జి ని సమకూర్చుట (3) న్యూ ప్రమోషన్ పాలసి.

**అందోళన కార్యక్రమము** (1) తేది. 01-06-2023 న డిమాండ్లపై కార్డులతో మానవ హారము చేయుట.

(బి) తేది. 14-06-2023న సంబంధిత రాష్ట్రాల గవర్నర్లకు మెమోరండములు సమర్పించుట

(సి) తేది. 07-07-2023న ఛలో ఢిల్లీ కార్యక్రమము చేయుట. కామ్రేడ్ 2018 నుండి ఇద్దరు మంత్రులు మారిన పరిస్థితులలో మార్పులేదు. కావున నిరాశ నిస్పృహలకు తావు ఇవ్వకుంటా పోరాటాలు చేద్దాము. మన సమస్యలు సాధించుకుందాము.

(2) ఉద్యోగులకు రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ లో వచ్చే డబ్బుపై నున్న ఇన్‌కంటాక్స్ సీలింగ్‌ను 3 లక్షల నుండి 25 లక్షల వరకు పెంచారు. అది తేది. 01-04-2023 నుండి అమలు అవుతుంది.

(3) టెలికం టెక్నిషియన్ పరీక్ష, జె.ఇ. పరీక్ష మరియు జె.టి.ఒ. (టి) పరీక్షలు మూడు కూడా తేది. 27-08-2023 న ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని కార్పోరేట్ ఆఫీస్ తేది. 26-05-2023న ఉత్తర్వులు ఇచ్చింది.

(4) గ్రూపు హెల్త్ ఇన్స్యూరెన్స్‌కు సుమారుగా 4 వేల వరకు ఆప్షన్‌లు వచ్చినట్టుగా తెలిసింది. వివరాలు తెలియ వలసి యున్నది. ప్రిమియన్ ఎక్కువగా నున్నదని చాలా మంది ఉద్యోగులు ఆప్షన్లు ఇవ్వలేదు. ప్రిమియన్ తక్కువగా నున్న (ప్రైవేట్) వాటికి ఆప్షన్లు ఇస్తున్నారు. కానీ ఈ మధ్యలో కొందరు వాట్స్‌ప్‌లలో బి.ఎస్.ఎన్.ఎల్. (యం.ఆర్.ఎస్.) మూత పడ్తుంది అని ప్రచారము చేస్తున్నారు. మాకు తెలిసినంత వరకు అటువంటి ప్రతిపాదన రాలేదు. కాకుంటే

బి.ఎస్.ఎన్.ఎల్ - (ఎం.ఆర్.ఎస్.)ను బలోపేతము చేయాలంటే పద్ధతులు మారాలి. ఏది ఏమైనా కంపెనీ ఆరోగ్యంతో పాటు ఉద్యోగుల ఆరోగ్యాలకు కూడా ప్రాధాన్యత ఉండాలనేది వాస్తవము అని పై అధికారులు గ్రహించాలి.

(5) హైదరాబాద్ జిల్లా కార్యవర్గము తేది. 20-05-223 న జిల్లా యూనియన్ ఆఫీసులో కా॥ పరం జ్యోతి గారి అధ్యక్షతన జరిగింది. సర్కిల్ కార్యదర్శి, సర్కిల్ అధ్యక్షులతో కలిసి 12 మంది బ్రాంచ్ కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కొందరు సర్కిల్ కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్ నాయకులు ఈ సమావేశానికి హాజరైనారు. కా॥వి.కె. ముత్తుజిల్లా కార్యదర్శి జిల్లాలోని సమస్యలు, నిర్మాణ సమస్యలపై వివరణ ఇచ్చారు. బ్రాంచి కార్యదర్శులు మాట్లాడుతు రెండు ప్రదాన విషయాలు చేప్పారు.

(ఎ) **సికింద్రాబాద్ సి.ఎస్.సి.లో ఒకరిద్దరు ఉద్యోగులు పని కట్టుకుని మహిళా ఉద్యోగులను వేధిస్తున్నారని, పని చేస్తే ఒక తప్పు, చేసిన చేయటం లేదని పై అధికారులకు లేనిపోనివి చెప్పి మహిళా ఉద్యోగులను మనస్థాపానికి గురి చేస్తున్నారని చెప్పారు.** ఈ విషయాలపై అధికారులకు చెప్పుతే వినీవినట్లుగా యుంటూన్నారని చెప్పారు.

(బి) హైదరాబాద్‌లోని సి.ఎస్.సీ.లలో పనిచేస్తున్న ఉద్యోగులను పనిచేయనీయకుండా, ఔట్ సోర్సింగ్ వాళ్ళను కూర్చోబెట్టి 'సిమ్ కార్డు'లు అమ్మించుచున్నారు. వేరే ఒక చోట ఫ్రాంచైజ్ వారు మన వారితో వారికి సంబంధించిన 'సిమ్ కార్డు'లు అమ్మాలని ఒత్తిడి చేస్తున్నారు. దాని పరమార్థము అర్థం చేసుకోవాలి. హైదరాబాద్‌లో అడ్మినిస్ట్రేషన్ ఉన్నదా? లేదా? అని అందరికి అనుమానంగా వున్నది. ప్రతి చిన్న సమస్య నెలల తరబడి పెండింగ్‌లో వుంటున్నావి. ఇవన్నీయు పై అధికారులతో మాట్లాడాలంటే ఎప్పుడు సమావేశాలని కాలాన్ని గడుపుట చూస్తున్నాము. ఇది మంచి పరిణామం కాదు. "ఆన్‌లైన్ అటెండెన్స్" మాత్రము గ్రూప్ 'సి/డి' వారికేనా అని అనుమానం వస్తున్నది. పై విషయాలపై సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ హెచ్.టి.డి.లో కార్మికుల సమస్యలపై ఆందోళన చేయాలని సూచించారు. అల్ ఇండియా సమస్యలపై వివరణలు ఇచ్చారు. క్రామేడ్ వి.ఆర్.ఎస్. తరువాత 1300 లుగా సుమారుగా గ్రూప్ 'సి/డి' ఉద్యోగులు మన రాష్ట్రంలో యున్నారు. వారి సమస్యలు మేనేజిమెంట్ పట్టించుకోక పోవుట విచారకరమని తెలియచేశారు. కా॥ సుధాకర్, బ్రాంచ్ కార్యదర్శి గారి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

(6) తేది. 01-06-2023 మానవ హారము కార్యక్రమము అన్ని జిల్లాలలో జయప్రదంగా జరిగింది. ఉద్యోగుల నుండి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా కొన్ని జిల్లాలలో మానవ హారముతో సహా చిన్న చిన్న ర్యాలీలు. ప్లే కార్డులు పట్టుకుని జరిపినారు. అదే విధంగా కరీంనగర్‌లో అమర వీరుల స్థూపము చుట్టూ నిలబడి కార్యక్రమము చేశారు. ఖమ్మంలో ఓల్డ్ బస్ స్టాండ్ కూడలిలో చేశారు. మన విజ్ఞప్తి మేరకు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు అన్ని ప్రదేశాలలో ఎక్కువ సంఖ్యలో హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి వరంగల్‌లో పాల్గొన్నారు. సర్కిల్ అధ్యక్షులు బి.ఎస్.ఎన్.ఎల్. భవన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము జయప్రదం చేసిన వారందరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

ఎ. రాజ

**(ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**— ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.**